

...న్న గిరి అంటారు. నేను ఎవరు కన్న బిడ్డనో ఎరగను. పెరిగింది కొద్దిపాటి ఆస్తిపరుల ఇంటే. నా అదృష్టమో, పెంపుడుతల్లి దురదృష్టమోగాని ఆవిడ కనలేదు. నా శైశవాయముననే విధవ అయింది. గారాబమో అనురాగమో శక్త్యనుసారంగా పెంచింది. యుక్తవయస్సువాడిని. నడివడిలోనే పతనం స్తంభించిపోయింది. ఎరకు ఏదో గురి ఉంచుతూనే ఉంటాడు దేవుడు. సుయోధన సార్వభౌముడిలాటి వారసు డొకడు అవురావురుమంటూ వేచిఉన్నాడు, ఎంగిలి విస్తరిలాటి ఆస్తికి. ఆప్యాయతలు విపరీతుల ఒలకబోస్తూ, లేని ప్రేమను అభినయిస్తూ అవకాశం కోసం కాచుకుని కూర్చున్నాడు.

అనుభవానుసారము అనిపిస్తున్నది ఇది — ఏది ఎలా ఉండాలో, ఎప్పుడు ఎలా పరిణామంచెందాలో నడిపించే అంతరాంతరాతీతశక్తికి చాలా బాగా తెలుసు. లేకుంటే మసలగలమా? నా అలవాటు అన్నింటికంటె ముఖ్యమైనది. అది గుడికి వెళ్లటము. వెళ్ళేది పవిత్రత కోసమైనా అపవిత్రత తలవనితలంపుగా తటస్థపడింది. గడిచిన కొన్ని సంవత్సరాలుగా ఆమె ఆ పరిసరాలనుండి నాలాగే ఆలయానికి ఆరాధన కోసం వచ్చింది. ఆదిలో పరిచయమే అయినా కోవెల అంత్య సోపానమునా నా పాలిటి ఆరాధ్యదేవతగా స్థిరపడింది. పరిచయాలుకూడా ప్రమాదభరితములే సుమా!

త్రివేణీ సంగమంలో అగపడని అంతర్వాహినిలాగా జగత్తు ద్వంద్వమయం అయినా మూడోస్థానం సర్వత్రా స్థావరమయింది. కాకపోతే భాగవతునికి, భగవంతునికి మధ్య ఆ పూజారి ఎందుకు? భిన్నత్వ భవనాలను వదలక ఏకత్వ నినాదాలు ఎన్ని గీపెడితేమటుకు ఏం ప్రయోజనం? వీనులు గింగుర్లెత్తటం మినహా నిష్ప్రయోజనమే. జాతి మతభేదాలు సమసిపోలేదు. అంతర్యుద్ధాలు మిగిలే ఉన్నాయి. కొద్ది, గొప్ప వ్యత్యాసాలు పట్టింపు కాకపోయినా మా పరిణయానికి "కులము" పెట్టని గోడ అయింది. వెలికిమించిన మాలిన్యమే లేదట!

నా సహవాసులుకూడా చాలామంది దోషంగానే తలచారు. ప్రాణాలు పోకముందే దేహానికి దూరంగా పోవజూస్తారు మనుష్యులు. ఆ సమయం అంతటి కటుత్వమయం కాబోలు! మనకు అసహ్యమయినంత మాత్రమున అంతట ఏవగింపు కాదు. ఒకచోట కంపు వేరొకచోట ఇంపు. అవాంతరాలమధ్య గిరగిరలాడుతున్న నన్ను చేయూతతో ఒడు చేర్చబూనినవారిలో ముఖ్యుడు మూర్తి.

అతడి మూర్తిత్వమే వేరు. మాటలు మనలాటివి కావు. చేతలు ప్రత్యేకమైనవి. అతడి హితప్రవచనాలే నా ఆత్మస్థైర్యం; నా జీవం.

* * *

నేనే మూర్తినండి. నమస్కారం ప్రతివారికి. పెరుగులో వెన్న ఉందని అనుభవముమీద అందరు ఒప్పుకున్నారు. హేతువాదులు సర్వాంతర్యామిని చాలా మటుకు విశ్వసించలేకపోతున్నారు. భక్తిని చిలికితే సమయానికైతే వెన్నలాటి చల్లని మూర్తి దర్శనం కూడా సులభమేనంటాను. అది సరే. అసలు విషయము. మా గిరి వివరాలు చాలామటుకు వినిపించే ఉంటాడి పాటికి. తాను దూరకంత లేదు మెడకో డోలన్నట్లు,

**పెరుగు చిలికితే వెన్న రావడం ఎంతసహజమో ఆరాధనలోంచి ప్రేమ పుట్టడం అంతే సహజం.... పవిత్ర దేవాలయ ప్రాంగణంలో భగవదారాధనకై వెళ్ళిన వానికి అందమైన అమ్మాయి కనిపించడం, అపై ప్రేమ కలగడం విడ్డూరం కాదు. అయితే జరిగేవి అన్నీ పవిత్రంగా, శుచిగా ఉంటాయనడానికి వీలులేదు గదా! చూపుతో గమ్యస్థానం చేరడం, మనసులో భోగాలలో తులతూగడం సులభం కాదు!**

వాడి బ్రతుకే భయకూపమయితే చేయూతగా ఆ అమ్మాయిని వెంటపెట్టుకున్నాడు. గిరి తల్లి చాలా మార్లు అతడి ప్రయత్నాన్ని విఫలముచేయుమని పాకులాడింది.

ఆమె కన్నీరుకి కరిగి సాధన చేయజూచాను. ఎదురుతిరిగింది. "మంచి కట్నంతో సాంప్రదాయపు సరికులపు అమ్మాయిని చేసుకోరాదా?" అంటే, "చూపుతో గమ్యస్థానాన్ని చేరడము, మనసుతో భోగాలతో తులతూగడములాగ సులభమా ఇది?" అన్నాడు. 'ఒరే గిరీ, ఎంత నేర్చావురా! వెనకటికి ఒక వేసవిలో సరదాకోసం వేటకు పోయాను. గాలమునకు గుచ్చిన ఎర లేదు. ఎరను మింగిన మత్స్యము కానరాదు. నా వేట విడ్డూరము. జలచరాలుకూడా తెలివి మీరాయేమోనని కనిపించని నవ్వు నవ్వాను. ఒకవేపు మోము. ఒకవేపు వీపు. ఏదీ వదలరానిది. తల్లి బిడ్డల మధ్య తటస్థ సందిగ్ధావస్థలో పడాను.'

బురదలో ఒక అడుగు పడినా — పది అడుగులు నడిచినా అంటేది బురదేకదా! పతిని కలిగి పరాయివాడితో సంచరించేది పతితకాక పతివ్రత అవుతుందా? అది మొదటి ఘట్టమే అయినా ఆ పిల్ల తలి నిజానికి నీతి తప్పింది. "ఇనుముతోపాటు అగ్నికికూడా సమ్మెటపెట్టు తప్పదు" అనేదే మన నీతి. విచక్షణ, వివేకం అనుకోడానికికూడా తావుండదు. ఒక్కొక్కసారి మనవారి స్థితి 'జాతక ప్రభావితము' అనుకుంటూ సరిపెట్టుకుపోకపోతే ఒక్కడుగుకూడా ముందుకు వెయ్యలేము. పిదపనే జగతి . . . ప్రగతి . . . అన్నీ.

ఈ ఇష్టము ఎప్పటికీ ఇలానే ఉండిపోదు. కష్టంగా వివరించలేనిది నిక్కచ్చంగా పరిణమించవచ్చు. పరిణామమే జగత్తుకు మూలము. మాటలతో మారే రోజుల దాటిపోయాయి. సుఖాలదాసులు కానిసూత్రాలకు కాదు, చివరకు దేవాలయంలో దంపతులుగా నిశ్చయించుకున్నారు. ఆ కన్య ముక్కుసూటిమాటవు మాటకారి. మూర్ఖత్వం ఎక్కువ. "అంటే ఒకరకపు ఆడితప్పని విధము. మాటతప్పని తీరు" అంటూ గిరి చాలామార్లు వక్కాణించాడు. నేనంటేమటుకు ఇంతవరకు ఆమెతో సంభాషించిగాని, పలకరించిగాని ఎరగను.

## కిలిమి నాగేశ్వరరావు

నేనే గిరిని ప్రేమించిన గిరిజను. ఆస్తినిగాని, అంతస్తునుగాని ఆశించికాదు. వారికోసం. నా వరుని ఎంచి, దేవుడిచ్చిన పతిగా తలచి నా మనసును వారికి ఆరాధ్య కుసుమంగా అర్పించాను. నా చరిత్ర వారికి పూర్తిగా విదితమే. నివేదించి నిదానంగా ఆలోచించే మాట ఇవ్వమని వేడాను. ఆలయం ఆవరణలో వారు వాగ్దానం చేశారు. ఆ కరస్పర్శ మా ఇతర స్పర్శకు స్వాతంత్ర్యాన్ని ప్రసాదించింది మాకు మేమే అయినా సాక్షి దైవమే. విశ్వాసాన్ని సడలించుకోలేదు. నమ్మిన దాన్ని అమలుజరుపుతున్నాం. సొంతా బ్రతికి ఉన్నానంటే . . ఉంటున్నది పత్నికాదు ... . అంత కంటె ఘనత వారి కరుణాకటాక్షం; ... వీక్షణం; అనునయం. ఈ జన్మకీ ఈ చరిత్రకి ఇది చాలు. మిగులకపోయినా దిగులులేదు.

సహనశీలాలకే ఈ లోకంలో హింసలు ఎక్కువగా దాపురిస్తుంటాయి. ఇంట, బయట నా పాలిటిపోటు, ఆ తీరు తలుచుకోడానికే గగుర్పాటు. నిజానికి ఇదొక రకమైన చిత్రవధ. మనోవ్యథ ఆత్మహత్యకి దారితీసే స్థితికి వచ్చేసేది. కాని వారి రాక నాకు అమృతం సేవించినట్లుండేది. వారి మాటలు బ్రతకాలనిపించేవి. "ఇందరిని కాదని మనముమాత్రం సుఖపడగలమా? మీరైనా వీళ్ళవారిని కాదనక హాయిగా ఉండ"మనేదాన్ని. నన్నోడించే నెపంతో వారు రాకపోతే నా హృదయవేదన మరణవేదనకూడా నెమ్మదించినట్లుండేది. వారు చేసేది నటన అయినా అనుభవం నిజంగానే ప్రవహించేది నాలో.

"సంపాదన చేతయితే అంతా సుఖమే ఆ మీదట." ఇదే పదేపదే అంటూండేవారు. నిమిత్తమాత్రంగా విన్నా, 'డబ్బుతో ప్రేమ కొనగలమా' అనిపించేది. ఈ నా జీవితఘట్టానికి అంతం . . . ముందే అశుభమా! కుతకుతా? ముగింపు ఎలా ఉన్నదో ... ! అంతా కానివారయితే, ఉంటే ... ? ఈ రంగంలో ప్రవేశంలోనే నిర్ణయం నిశ్చయించుకున్నాను. ఇది అయితే అది విఘ్నము. అది అయితే ఇది విఫలము. కాని సదా సఫలతనే కోరుకుంటాను.

దేనికయినా యోగము సిద్ధించాలంటే త్యాగబుద్ధి పరిపూర్ణమవాలి. నా నడతపై ఎన్నో దిష్టాభిప్రాయపు కట్టుకథలు. అందులో అధికంగా శీలం శంకింపులు. 'తల్లి గట్టు మేస్తే పిల్ల చేను మేస్తుందా?' అనే ధోరణిలో ఉన్నంత అవకాశంలోనే అతి వ్యంగ్యంగా బోధించేవారట. చెప్పుడుమాటలు తీపి, నిజపు చేదు నాకు తెలియనిదికాదు. ఈ ఆలోచనలప్పుడు ... కషాయం తాగిన వికారం ప్రవహించేది.

* * *

గిరితో ఆ ఊరివారి మాట ఇలాగ సాగాయి:

"ఈ జీవితగాథ జరిగిన చోటు ఇది. అన్నీ ఎరిగిన సాంఘికులం మేము."

"ఉండండయ్యా! అందరు ఒక్కసారే చెబితే ఏమర్థమవుతుంది? కాకిగోలతప్ప."

"అయితే నీ దృష్టిలో మేమంతా కాకులమటయ్యా? ఆ మాటకి వస్తే నలగా నీ కీచుగొంతూ మధ్య. కాకివి నువ్వే అవుతావు. నువ్వు కాకి! నీ అబ్బ కాకి! నీ వంశం కాకి."

"అరెరే! అతనేదో ...టవరసకి అంటే మీ లా

పట్టించుకోవటము, ప్రతీకారవచనాలు పలకటము పనికాదు. అందుకే ఎక్కుపెట్టిన అంబు, వదలబోయే మాట సమానమన్నారు. గురి తప్పితే గుచ్చుకోక మానదు. ప్రమాదమయితే ప్రతీకారము జరగక పోదు."

"కోకిలలాగ పలికేవు. చెప్పవలసినదంతా నీవే చెప్పు." మేఘగర్జనలా మోగింది ఆ వినాదము.

"సంస్కారం మనవారికి, పగవారికి. కోకిలకూడా కాకులలోనే పెరిగి పెద్దదవుతుంది. ఈ లోకంలో జీవన్మృతులమధ్య కూడా అందరూ ఎరిగిన మనిషి ఎవరూ లేరు; ఉండబోరు. ఏవో కొన్ని పరిసరాల్లో పరిభ్రమించి జీవితాలు కడతేర్చుకుపోతుంటారు."

అపాయమే నిశ్చయంగా అసన్నమైన కాలంలో ఉపాయాన్ని ఊహించడంలో ముందువెనకలు పాటించరు. వాస్తవానికి ఆ గిరిని వారు పెంచుకోబట్టి ఆ కులపు వాడు, ఆ వంశమువాడు అయ్యాడు. లేకుంటే? అంతటి విశాలభావన ఎక్కడిది, రానేరాదు.

ఆతరవాత ... పాపం మూర్తికి గిరిజకు మధ్య సంబంధాన్ని తగిన ఆధారాలతో కల్పించారు. ప్రచారం చేశారు. సమయం అసన్నమయితే పరిస్థితులు అన్నీ చక్కగా సమకూడుతాయి. అదే విచిత్రము. "అతి నేర్పుగా కప్పిపుచ్చాలనే అంత తీవ్రంగా సంస్కరణ అంటూ, ఘనత అంటూ నీలోని ఆ భావనను మరీ మరీ పురికొల్పి, ఘనీభవింప జేస్తున్నాడు" అని గిరికి బాగా దుర్బోధ కావించారు.

అశనిపాతములాంటి వార్తతో ప్రతీకారవాంఛతో మారణాయుధ మొకటి ధరించి, ఉద్రేకోన్మాదములతో బయలుదేరాడు గిరి. ప్రకృతిమాయ కాబోలు అది! క్షణభంగుర జీవితాలు క్షణక్షణానికే తిరిగిపోతూ మటుమాయమయిపోతూంటాయి. అతణ్ణే బంధించారు. మత్తుఇంజక్షనులు ఇప్పించారు. ఇదే అదనుగా గిరిజను గదమాయించారు. గజగజలాడించారు. స్థానం మార్పించారు. బలవంతాన ఎచటికో తరిమి వేశారు దూరంగా, మళ్ళీ కలుసుకొన వీలులేకుండా. మూర్తిని ప్రతిష్ఠాభ్రష్టుణ్ణే చేశారు. పలుగురిలోను తలఎత్త వీలులేనట్టి విధంలో చివాట్లు, ఆశీర్వదించారు. దిగ్భ్రమతో మూగవాడయిపోయాడు మూర్తి! పలకటానికిమటుకు పలుకులు ఏమి మిగిలాయి గనక? 'అన్నీ తెలిసిన దేవుడు ఒకడు కలడు. అతడు మేలు చేయును' అని తలచి మారుమాటాడక మిన్నకుండిపోయాడు. తల వాలేశాడు. బ్రతుకుతెరువుకి అయినవారికి దూరంగా ఇక్కడ ఉంటున్నాడు. తీవ్రాలోచనానంతరం నిశ్చయం నిర్ణయించుకున్నాడు.

భానుడికికూడ గిరి కుటుంబంవారికిలాగ ఆనందం నిండి పండిపోయిందేమో త్వరగా ఉదయించినట్లనిపించాడు. మేలుకున్న గిరి కిరణంకంటె మాటిగా మూర్తిని హతమార్చబోయాడు. తలుపులు తాళంతో బంధించబడ్డాయి. ఇంటిగలవారు "రాత్రికి రాత్రే ఖాళీచేసుకుపోయాడు" అన్నారు, అదోమాదిరి తోరణిలో. గిరిజ జాడ ఎక్కడా తారసపడలేదు.

మనుష్యులు సుఖంకోసం దగ్గరదారులు నిత్యం అన్వేషిస్తున్నట్లే మనస్సులుకూడా ముందు చెడునే బాగా యోచిస్తాయి. అలాటి మనిషే కాబట్టే గిరికి

# ఛలోక్తిచ్ఛటలు

[ ఇటీవల హైదరాబాదులో జరిగిన ఉర్దూ హాస్య రచయితల సమావేశంలో వినిపించిన కొన్ని ఛలోక్తులు. ]

## రాజేందర్ సింగ్ బేదీ:

"నన్ను ఈ సమావేశానికి అధ్యక్షుడిగా ఉండమని ఆహ్వానించారు. ఆహ్వానం అందగానే అద్దంలో నా మొహం చూసుకున్నాను. వెంటనే ఒప్పుకున్నాను."

• • •

## ఖన్నా:

ఈ రోజుల్లో పాలలో నీళ్ళు కూడా కలవటం మానివేశారు పాలవాళ్ళు. కొన్నిచోట్ల కుండెడు నీళ్ల ఖరీదు రూపాయి ఉంది.

ఆడవాళ్లకి గాజులకంటె కళ్లజోళ్ళు ఎక్కువ ఉపయోగం. కారణం మునుపు బియ్యంలో రాళ్ళు ఏరేవారు. ఇప్పుడు రాళ్లలో బియ్యం ఏరుతున్నారు. ఈ పనికి కళ్లజోళ్ళు బాగా ఉపయోగపడతాయి.

• • •

## మలాల్ అహమద్ సిద్ధికీ:

ఒక యజమాని ఉద్యోగం పోగా, 'రొట్టెలు నేయితో చేయవద్దని' నౌకరుతో చెప్పాడు. ఒకరోజున నౌకరు నేతితో చేసిన రొట్టెలు తింటూ ఉండగా ఆయన చూశాడు. "ఏమయ్యా నెయ్యితో రొట్టెలు ఎందుకు చేశావు" అని అడిగాడు.

అందుకు నౌకరు సమాధానం చెప్పాడు: "ఉద్యోగం పోయింది మీకుకాని, నాకు కాదుగా."

• • •

## షరీఫ్ అస్లమ్:

ఒక ఘరానా వ్యక్తిని 25 పూలదండలు వేసి సత్కరించినా, విచారంగా ఉండడం చూచి మిత్రుడు అడిగాడు: "ఎందుకు అలా ఉన్నావు."

అతని సమాధానం: "నా దగ్గిర 50 దండలకి డబ్బు తీసుకున్నారు. . . వేసింది పాతికేగా."

• • •

## యూసుఫ్ నిజామ్:

ఒకడు 2801 బొద్దింకలు కావాలని ప్రకటన చేశాడు. ఒకడు ఎందుకయ్యా అన్ని బొద్దింకలు అని ప్రశ్నించాడుట.

మా ఇంటి యజమానితో నాకు పోట్లాట వచ్చింది. తీసుకున్న ఇల్లు తీసుకున్నట్టుగా తిరిగి అప్పగించమని కోర్టునించి తాఖీదు తెచ్చాడు" అని సమాధానం యిచ్చాడు.

• • •

## నిజామ్:

ఒక స్త్రీ కోర్టుకు సాక్షిగా వచ్చింది. న్యాయవాది ఆమె వయస్సు ఎంతని ప్రశ్నించాడు. ఆమె చెప్పటానికి సందేహించింది.

లాయరు "ఆలస్యం చేసిన కొద్ది వయస్సు పెరుగుతుంది. త్వరగా చెప్పు" అన్నాడు.

ఆమె "21 సంవత్సరాల కొన్ని నెలలు" అంది.

"ఎన్ని నెలలు" అని మళ్లీ అడిగాడు.

"108" అంది తకీమని.

## షమ్సినిహాజ్:

ఆహారమంత్రిగా ఉన్నాయన ఒకరు యుద్ధ మంత్రి అయ్యారు. ఆయన ఒక ప్రకటనలో "ఇహ యుద్ధాలు ఉండవు" అన్నారు. 'ఎందువల్ల' అంటే తను ఆహారమంత్రిగా ఉన్నప్పుడు ఆహారం లేదు కాబట్టి అని సమాధానం చెప్పారుట.

• • •

## రాజిబషీర్ అహమద్:

ఒక డాక్టరు రోగికి విరోచనాల మందు ఇచ్చాడు. రోగి చచ్చిపోయినా విరోచనాలు అవుతూనే ఉన్నాయి. అప్పుడు డాక్టరు "చూశారా నా మహిమ. రోగి చచ్చినా మందు పని చేస్తూనే ఉంది" అన్నాడు గర్వంగా.

• • •

## రషీద్ ఖురేషి:

ఒక గుమాస్తా చచ్చిపోయాడు. ఇతను కాలం తీరకముందే ఎట్లా వచ్చాడు అని భగవంతునికి అనుమానం వచ్చి ప్రశ్నించాడు.

"శ్రీకొంచిమెంటు అనే కొద్దతి దెబ్బ తగిలింది" అని సమాధానం.

సేకరణ:

కె. రామారావు

కూడా గాలివటము గిరికిల్లాంటి ఊహలే ముడులు తిరిగి మెదడు మొద్దుబారిపోయింది. వినుగుగా ఇంటికి వెళ్ళి కటువుగా అన్నాడు, "అమ్మా! మీరు నిశ్చయించిన సంబంధాన్ని చేసుకోడానికి సంసిద్ధంగా ఉన్నాను." సన్నాహాలు త్వరత్వరగా జరిగింది" అని. కొత్తగా కూతవట్టిన పుంజు ఎక్కడో "కొక్కొరోకో" అంటూ కూసింది అప్పుడే తెల్లవారినట్టు. నిజానికి ఎప్పుడో తెల్లవారింది. ★